ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక



కీసర: మత సామరస్యానికి ప్రతీకగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కీసరలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, నాయకులు కృష్ణ యాదవ్, విజయ్‌రెడ్డి, రవీందర్, రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, రమేష్, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాజామొయినుద్దీన్, ఆరీఫ్, యూసుఫ్, సాదిక్‌అలీ, ముజుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం



శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న కాలనీవాసులు

నిజాంపేట్: శ్రీనివాస్‌నగర్ కాలనీవాసులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మార్చి 29న జరగనున్న బ్యాడ్మింటన్ లీగ్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, జీవన్, పవన్, సునీల్, సత్య, నవీన్, కపిలేశ్వరరావు, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటగుట్ట పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం

సుభాష్‌నగర్: గాజులరామారం లాల్‌సాహెబ్ గూడలోని కోటగుట్ట పెద్దమ్మ ఆలయ 14వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మణ్, సభ్యులు యాదయ్య, బాల చిత్తారి, నగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



జితేందర్‌కుమార్

కుత్బుల్లాపూర్: ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..బీహార్‌కు చెందిన జితేందర్ కుమార్(27), సంగీత భార్యాభర్తలు. బతుకుదెరువు కోసం ఆరు నెలల క్రితం నగరానికి వలసవచ్చి సుభాష్‌నగర్‌లో ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నారు. అయితే ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో మనస్తాపానికి గురైన జితేందర్‌కుమార్ ఈ నెల 21న ఎలుకలు మందు తాగి ఈ విషయాన్ని భార్యకు తెలిపాడు. వెంటనే అతన్ని సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

నిజాంపేట్: భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ప్రగతినగర్ పరిధిలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ భారత దేశ స్వాతంత్ర్య సమరయోధులు అని అన్నారు. నేటి యువత భారతదేశ చరిత్రను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో చెప్పేది నిజం అని నమ్మి, కుల, మతాల మత్తుల్లో తూలుతున్నారన్నారు. ఇకనైనా నేటి యువత భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధనకు ప్రపంచ వ్యాప్తంగా ముందుకు తీసుకుపోవాలని కోరారు.

భగత్‌సింగ్‌నగర్‌లో..

చింతల్: భగత్‌సింగ్ వర్ధంతిని ఆదివారం భగత్ సింగ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తమ ప్రాణాలను అర్పించారని, చిరు ప్రాయంలో దేశం కోసం వారు చేసిన పోరాటాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో..

జగద్గిరిగుట్ట: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో గల భగత్ సింగ్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోధా వెంకటేష్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర నాయకుడు ఏసురత్నం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..సమసమాజ స్థాపనే ధ్యేయంగా, సోషలిస్టు రాజ్య స్థాపన కోసం తన ప్రాణాలర్పించిన యోధుడు షహీద్ భగత్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీసీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, జార్జ్, శ్రీనివాస్, భీమేశ్, సీపీఐ ఏఐవైఎఫ్ నాయకులు పి.నర్సయ్య, బాబురావు, రాములు, హరినాథ్ రావు, యాదయ్య, ఆవుల కృష్ణ, సామ్యూల్, ఇమామ్, జంబూ, ప్రభాకర్ పాల్గొన్నారు



జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో..

మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ నర్సింహులు

అల్విన్‌కాలనీ: మత్తుపదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ నర్సింహులు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ శ్రీవీరాంజనేయ శివాలయ ప్రాంగణంలో ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌తో కలిసి కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. టెలిఫోన్ టవర్స్ వల్ల రేడియేషన్ ప్రభావంతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కాలనీ వాసులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలతో యువత పక్కదారి పడుతున్నారని వివరించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. కాలనీల్లోని సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేసుకోవాలన్నారు. కాలనీలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు భగవంత్‌రెడ్డి, ధర్మారావు, శంకర్‌రెడ్డి, రాజు, కిరణ్, వెంకటేశ్, చారి, బాల్‌రెడ్డి, శ్రీలత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కోలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులు హన్మంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ వార్డు జి.పి.ఆర్ లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని హన్మంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ..త్వరలోనే కమిషనర్‌తో మాట్లాడి వీలైనంత త్వరలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్‌రెడ్డి, కోలన్ జీవన్‌రెడ్డి, అంబరెడ్డి, రాకేష్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్నస్వామి కల్యాణం





కల్యాణంలో పాల్గొన్న ఎంపీ రాజేందర్, ప్రత్యేక అలంకరణలో మల్లికార్జున స్వామి

మూసాపేట: మూసాపేటలోని మల్లికార్జున స్వామి ఆలయంలో కల్యాణోత్సవం మూసాపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, అలంకరణ, మల్లికార్జున స్వామి కల్యాణం, అగ్ని గుండాలు, బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, బాబురావు, బీజేపీ సీనియర్ నాయకులు రాజేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ ఆర్కె ఎల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



కాలనీలో పర్యటిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

కూకట్‌పల్లి: మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, శ్రీశ్రీనగర్‌లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరానగర్ వాసులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పట్టాల పంపిణీ, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, సీనియర్ నాయకులు రాజేశ్వరరావు, ఐలయ్యయాదవ్, యంజాల పద్మయ్య, శ్రీకర్‌రావు, నక్క అనిల్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: హామీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ రామ్‌నరేశ్ నగర్‌లో మాజీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమ పథకాల జాడలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినట్లుగా బడ్జెట్ తయారు చేశారని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, పార్టీలో చేరిన వారిలో వెంకటయ్య, అర్జున్ రెడ్డి, రాము, మహేశ్, ప్రతాప్‌రెడ్డి, చిట్టిబాబు, రాములు గౌడ్, మహేందర్, నరసింహ, రవీందర్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అల్లాపూర్ డివిజన్‌కు చెందిన రమణయ్యకు రూ. 1,10,000ల చెక్కును, మూసాపేట డివిజన్‌కు చెందిన గాడి మనోహరీకి, కేపీహెచ్‌బీకి చెందిన జ్యోతికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ తల్లి బోనాలు



ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేట: మూసాపేటలోని ధోబీఘాట్‌లో రజక సంఘం మూసాపేట ఆధ్వర్యంలో ఆదివారం ఈదమ్మ, ఎల్లమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, బాబురావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజల అనంతరం బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు నోముల సుందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.యాదగిరి, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, సలహాదారులు ఎస్. స్వామి, రాము, యాదయ్య, శంకర్, నరేశ్‌బాబు, శ్రీశైలం, రామకృష్ణ, బాబు, మల్లేశ్, రాజు, చిట్టు, కాంగ్రెస్ నాయకులు చున్ను పాషా, సచిన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, అందుకోసం ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులను వాడాలని లయన్స్ క్లబ్ హైదరాబాద్, పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లయన్ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ రైతు బజార్ స్నేహపురికాలనీ, పర్వత్‌నగర్‌లలో జరిగే వారాంతపు సంతలో జనుము బట్టతో తయారు చేసిన సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో క్యాన్సర్, గుండెనొప్పి వంటి వ్యాధులు వస్తున్నాయని, బట్టసంచులనే వాడాలని సూచించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మోతీనగర్: ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకున్నప్పుడే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని జల మండలి మూసాపేట డిప్యూటీ జనరల్ మేనేజర్ శివ అన్నారు. జల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్‌లో నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని స్థానికులతో కలిసి జల మండలి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

సుభాష్‌నగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సతీష్‌సాగర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో జయభేరి, బ్యాంక్ కాలనీ, ఎన్‌సీఎల్ నార్త్, సిరి సంపద కాలనీలవాసులు ఆదివారం ఎంపీ ఈటలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించగా వాటిపై స్పందించిన ఎంపీ వెంటనే సీడీఎంఏ కమిషనర్ శ్రీదేవితో ఫోన్‌లో మాట్లాడారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేయాలని సీడీఎంఏకు ఎంపీ సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరితారావు, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం పదిలం



రుక్మిణి ఎస్టేట్స్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: వ్యాయామంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ రుక్మిణీ ఎస్టేట్‌లోని పార్క్‌లో రూ.11 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ..ఆహ్లాదకర వాతావరణంలో కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతినిత్యం వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రుక్మిణీ ఎస్టేట్స్ అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, సభ్యులు శంకర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లను తరలించండి



జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ సమీపంలోని బస్‌షెల్టర్ ముందు ప్రమాదకరంగా ఉన్న పైప్‌లు

రంగారెడ్డినగర్: కుత్బుల్లాపూర్ జలమండలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇటీవల నూతన పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాన రహదారుల వెంబడి భారీ పైప్‌లను డంప్ చేశారు. అయితే జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్‌షెల్టర్ సమీపంలో వేసిన పైప్‌లను రోజుల తరబడి తరలించడం లేదు. దీంతో బస్సులు ఎక్కేందుకు బస్‌షెల్టర్ నుంచి కిందకు దిగే క్రమంలో ప్రయాణికుల కాళ్లకు పైప్‌లు తగలడంతో అదుపు తప్పి కింద పడుతున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు బస్‌షెల్టర్‌ను ఆనుకుని డంప్ చేసిన పైప్‌లను తరలించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అనాథాశ్రమానికి టీవీ, ఫ్యాన్లు అందజేత



అనాథాశ్రమంలో సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగులు

జగద్గిరిగుట్ట: గాజులరామారంలోని నయా శ్రీ ఫౌండేషన్ అనాథాశ్రమానికి సైబేజ్ సాఫ్ట్‌వెర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆదివారం సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా టీవీ, 4 ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా సైబేజ్ కంపెనీ సీనియర్ సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ మాట్లాడుతూ..సైబేజ్ కంపెనీ ఇలా అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు చేయూతనియ్యడంలో ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. భవిష్యత్‌లో కూడా వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకురాలు అనిల్ రాజ్ సైబేజ్ కంపెనీ ఉద్యోగులు వెంకటేశ్, తిరుపతి, రామకృష్ణ, రమేష్, సాయి ప్రసాద్, హేమ కుమార్, సంతోష్, జనార్దన్, వినేష్, వర్షిత, ఐశ్వర్య, అనులేఖ, సౌజన్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ జాగృతి ఫైన్ కాలనీలో ఆదివారం పర్యటించారు. వివిధ సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్‌కు వివరించారు. ప్రజా సమస్యలపై అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, విద్య, ఎల్ శ్రీనివాస్, శాలిని, ప్రసాద్, దీక్షిత్, గౌరిశంకర్, విష్ణుప్రియ, ప్రశాంత్, విజయశ్రీ, ప్రకాశ్, రమణ, పూర్ణల్, మురళి ప్రసాద్, భరత్, ఉషారెడ్డి, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

జగద్గిరిగుట్ట: రాజీవ్ గృహకల్పలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. కాలనీకి చెందిన లానా, మిత్రుల ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవ నినాదంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయగా బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జయశంకర్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు.